క్లుప్తంగా

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మోత్కూరు : ఎన్నికల కోడ్‌లో భాగంగా మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వేసిన ముసుగును తొలగించాలని శనివారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్ విగ్రహానికి ముసుగు వేయడం నిబంధనలకు విరుద్ధమని, తక్షణమే ముసుగును తొలగించాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమ్మడెల్లి పరశురాములు, ప్రధాన కార్యదర్శి అన్నందాసు మత్స్యగిరి, ప్రతినిధులు ఇటికాల నరేష్, పందుల నరేష్ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో నవంబర్ 11న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకుల సందెల శ్రీనినివాస్, ధానయ్య, లింగస్వామి, శ్యామ్ ఉన్నారు.

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో ఈనెల 11న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు సంబంధించిన కరపత్రాలను శనివారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి, చింతల సాయిలు, ఎర్ర శంకర్, లింగస్వామి, శివ ఉన్నారు.

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి



కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి

రాజాపేట : మండలానికి చెందిన కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. గతంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగిన నాగిర్తి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో శ్రీనివాస్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించినట్లు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామచంద్రయ్యను మెజార్టీతో గెలిపించాలి



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

మోత్కూరు : తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కేంద్రంలోని ఆ పార్టీ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య, ఉపాధ్యక్షుడు ఆరె శ్రీను, నాయకులు ఎడ్ల రాము, జినుకల దశరథ, నిలిగొండ మత్స్యగిరి, శివ, చంద్రమౌళి, పూల శ్రీను, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌ను గెలిపించాలని ప్రచారం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 1వ వార్డు పరిధిలో పాతబజార్, గడిబజార్లలో తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న, నాయకులు పురుగుల మల్లయ్య, నాగరాజు, కల్లెం నర్సింహ, నరుకుడు బిందెల శ్రీను, జంగ వెంకటనర్సయ్య, నిలిగొండ అంజయ్య, బోయిని నర్సింహ, మహ్మద్ రఫి, శంకరయ్య, కృష్ణయ్య, చింటు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రౌండ్ వాటర్ జిల్లా డీటీ, మండల నోడల్ అధికారి జ్యోతికుమార్ అన్నారు. మండలం కేంద్రంతో పాటు మండలంలోని హాజీపూర్ గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పద్మ, ఏఈఓ రఫీ, పీఏసీఎస్ సీఈఓ జయేందర్, ప్రశాంత్, వీరస్వామి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు నాలుగు నామినేషన్లు దాఖలు

- భువనగిరిలో మూడు, ఆలేరులో ఒకటి



భువనగిరి : పైళ్ల శేఖర్‌రెడ్డి తరపున నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కొల్పుల అమరేందర్



భువనగిరి : నామినేషన్ పత్రాలు అందజేస్తున్న పూస శ్రీనివాస్



భువనగిరి : ఇండిపెండెంట్‌గా నామినేషన్ పత్రాలు అందజేస్తున్న రీజనల్ రింగ్ రోడ్డు బాధితుడు పాండు



యాదగిరిగుట్ట : ఆర్వోకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బుగ్గ శ్రీకాంత్

భువనగిరి : భువనగిరిలో రెండో రోజు ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి తరపున రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, బీఆర్‌ఎస్ నాయకులు నల్లమాస పాండరిలు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా భువనగిరి పట్టణానికి చెందిన పూస శ్రీనివాస్ రిక్షాపై వచ్చి ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం రాయగిరికి చెందిన రీజినల్ రింగ్ రోడ్డు బాధితుడు ఆవుశెట్టి పాండు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఆర్వో అమరేందర్‌కు అందజేశారు.

ఆలేరులో ఒకరు దాఖలు..

యాదగిరిగుట్ట : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజైన శనివారం ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి వీరారెడ్డి వెల్లడించారు. విద్యార్థి రాజకీయ పార్టీ నుంచి పట్టణంలోని యాదగిరిపల్లికి చెందిన బుగ్గ శ్రీకాంత్ తన నామినేషన్ పత్రాలను ఆర్వో వీరారెడ్డికి అందజేశారు. సోమవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ఊపు అందుకోనుంది.

పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



బీబీనగర్ : పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముద్దసాని కిరణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేర్చిపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఆయన శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మండలంలోని నాతాళ్లగూడెం, వెంకటాపురం గ్రామాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, సామ రాంరెడ్డి, మోటే నర్సింహ, కొత్త నర్సింహ, మద్దెల మంజుల, ఏనుగు అంజిరెడ్డి, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం రాత్రి ప్రారంభించారు, అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకుల పెంటయ్య, ఇస్తారి, ఐలయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో బీఆర్‌ఎస్ ప్రచారం

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, యువజన విభాగం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు, అంకర్ల మురళి, ధనంజగౌడ్, ప్రవీణ్‌కుమార్‌గౌడ్, వరిగంటి రమేష్‌గౌడ్, మహేష్, గణేష్, శివ, బీరప్ప, గంజి సందీప్‌కుమార్, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులను నిలదీయాలి

గుండాల : గొర్రెల, మేకల పెంపకందారుల నుంచి డీడీలు తీసుకొని గొర్రెలు పంపిణీ చేయని బీఆర్‌ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లో గొర్రెల పంపిణీ పథకానికి 836 మంది లబ్ధిదారులు డీడీలు తీసినప్పటికీ రెండో విడత గొర్రెల పంపిణీ జరగలేదన్నారు. గొర్రెల, మేకల పెంపకందారులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఆయన వెంట సత్యనారాయణ, అంజయ్య, ఖలీల్ తదితరులున్నారు.

తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు

చౌటుప్పల్ : తాను కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరుతున్నానని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మొద్దని కోరారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్‌లోకి వస్తుండడాన్ని జీర్ణించుకోలేక ఇతర పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో తనపై కావాలని ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే చర్యలు తప్పవన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయమే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పాలడుగు వెంకన్న, చింతల సాయిలు, బొబ్బిళ్ల మురళి, పందుల రాజేష్, కల్లెం దయాకర్, పల్సం శ్రీను, బండమీది వెంకటేష్, పెద్దగోని రమేష్, అబ్బాసిబేగం, రాంబాబు, తదితరులు ఉన్నారు.

పిడమర్తి రవికి తుంగతుర్తి టికెట్ కేటాయించాలి

మోత్కూరు : తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపిన పిడమర్తి రవికి కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి టికెట్‌ను కేటాయించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. పిడమర్తి రవిని తుంగతుర్తి అభ్యర్థిగా ప్రకటిస్తే 60వేలకు పైగా ఉన్న మాదిగల ఓట్లు పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి మురళి, జంగ శేఖర్, తరుణ్, సాయిశివ ఉన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన

భువనగిరి : పట్టణంలోని ఇండియా మిషన్ హైస్కూల్‌లో శనివారం గాడ్స్ హర్ట్ ఫర్ ది నేషన్స్ డైరెక్టర్ పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ ఫోరమ్ కన్వీనర్ రాయదాస్‌రాయ్ ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సామాజికవేత్తలు పిన్నింటి సరోజనారెడ్డి, రాజీవ్, పాఠశాల కరస్పాండెంట్ జూడ, బాలేశ్వర్, దరిపల్లి ప్రవీణ్, జాన్సన్, రాయన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధర్నా

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులు మాజీ ఎంపీటీసీ జిన్నా మల్లేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా శనివారం 4వ రోజుకు చేరుకుంది. ధర్నాలో వల్దాస్ రాజ్ కాళభైరవ, పిన్నం శ్రీశైలం, అన్నెపు గనేష్, నాకెరకంటి శ్రీను, డొంకెన శ్రీశైలం, బాల్‌రాజ్, జాంగీర్, మల్లేష్, పాండు, బాలయ్య ఉన్నారు.

కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్ : మండలంలోని పెద్దకొండూర్ గ్రామంలో గల చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని మట్టితో చదును చేసి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మోర లింగస్వామి అధికారులను కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. కొంత మంది ఎఫ్‌టీఎల్ పరిధిలో భూములు కొనుగోలు చేసి ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తక్షణమే కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దరావులపల్లి, కప్రాయిపల్లి, జలాల్‌పురం, ముక్తాపూర్, మెహర్‌నగర్, పోచంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు, భూములు ఇచ్చారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ స్కీమ్‌లను అమలుచేస్తామని వెల్లడించారు.

రావులపల్లిలో చేరికలు..

మండలంలోని పెద్దరావులపలిలో బీఆర్‌ఎస్ నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రైతుసంఘం కన్వీనర్ జడల అంజయ్యతో పాటు ఆయా గ్రామాల్లో సుమారు 300మంది వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, నాయకులు తడక వెంకటేశం, మర్రి నర్సింహారెడ్డి, భారత లవకుమార్, మలిపెద్ది అంబరీష్‌రెడ్డి, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, సామ మోహన్‌రెడ్డి, గునిగంటి రమేశ్, ఏర్పుల శ్రీనివాస్, కాసుల అంజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన వార్డుసభ్యులు పబ్బాల నగేష్, బోయిని లక్ష్మీవెంకటేష్ శనివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, ఉపసర్పంచ్ మైలారం మౌనిక బాలకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ పెంటయ్య, భువనగిరి వెంకటేష్, సుర్పంగ రవి, చందు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో పలువురు యువకులు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాయ మాటలు నమ్మి ప్రతిపక్షాలను గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడుకు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ చేసిందేమీలేదన్నారు. మాటపై నిలబడని వ్యక్తులకు ప్రజలు ఓటు వేయొద్దన్నారు. ఆశీర్వదించి మళ్లీ తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మత్స్యపారిశ్రామిక జిల్లా చైర్మన్ పాశం సంజయ్‌బాబు, నాయకులు కానుగు బాలరాజు, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సుర్కంటి నవీన్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం, బీమిడి రాంరెడ్డి, కొలను శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఆకాష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆలేరు గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

ఆలేరురూరల్ : ఆలేరు గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ ఆలేరు అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిలుగా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోమ వీర్రాజు, ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్ పాల్గొని మాట్లాడారు. బీజేపీకి 309 బూత్‌లు, 100శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లే ఆయువు పట్టుఅన్నారు. స్థానికంగా జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కష్టపడి పనిచేయాలని, బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన దమ్ము ఒక్క బీజేపీదే అని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తమదన్నారు. ఈ సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరిగె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, సురేష్, సముద్రా కల్పన, వివిధ మండల అధ్యక్షులు, బందెల సుభాష్, తోట మల్లయ్య, మహేష్, శంకర్, నరేందర్, భాస్కర్, పేరపు ఆనంద్ పాల్గొన్నారు.

బతుకమ్మా.. మన్నించమ్మా



ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలోని చెరువులు, కుంటల్లో చుక్క నీరు లేకపోవడంతో ఇటీవల సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మలను ముత్యాలమ్మ గుడిపైన పెట్టారు. అవి ఇప్పటికీ అలానే దర్శనమిస్తున్నాయి.

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

- ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత



ఆలేరురూరల్ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

ఆలేరురూరల్ : ఎన్నికల్లో కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి మోసపోవద్దని, భువనగిరి ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలేరు అభివృద్ధిని ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విశ్వాసాన్ని ప్రజలు ఓట్ల రూపంలో చాటాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి చేస్తామని దొంగ మాటలు చెబుతున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోయి, బతుకులు ఆగమవుతాయన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవివెంకటేష్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నర్సింహులు, జూకంటి శ్రీకాంత్ కందుల, సునీత, శ్రీకాంత్, జంపాల దశరథ, బాలస్వామి, మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్, సంపత్, సంతోష్, మరమేశ్వర్ పాల్గొన్నారు.

వెల్మజాలలో బీఆర్‌ఎస్ ప్రచారం

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగి బాలకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ బాల కొమురయ్య, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, బాలమల్లు, రాజు, మాజీ సర్పంచ్ దాచ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని సాధువెల్లికి చెందిన పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, దయ్యాల శ్రీరాం, దుబ్బాసి ప్రవీణ్, బేతి శ్రీధర్, బేతి బాలరాజ్, కొంగరి పురుషోత్తం, కుసుమ నర్సింహులు, గుండాల మండలం కొమ్మాయిపల్లికి చెందిన భూక్యా వాసు, భూక్యా రమేష్, శ్రీను, మాన్‌సింగ్, బొమ్మలరామారం మండలం కేకే తండాకు చెందిన మాజీ సర్పంచ్ లావూడ్యా బిచ్చానాయక్, నందా నాయక్, గిరినాయక్, బొమ్మలరామారం మండలం జలాల్‌పూర్‌కు చెందిన దుంపల రమేష్, పులగల్ల పరమేష్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంజనేయస్వామి గుడి లేని ఊరు లేదని.. సీఎం కేసీఆర్ పథకం అందని ఇల్లు లేదని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సర్పంచ్ మీన సత్యలక్ష్మీరాజు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీను, బూడిద కృష్ణ, జిల్లా నాయకులు వంటేరు సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుజ్జుక ఎల్లుబాయి, యూత్ అధ్యక్షులు మ్యాక భాస్కర్, మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ పరుశరాం, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాల్‌నర్సయ్య, నాయకులు తదితరులున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కష్టాలు తీరుతాయి



సమావేశంలో మాట్లాడుతున్న వేముల వీరేశం

రామన్నపేట : కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల కష్టాలు తీరుతాయని నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం, పార్టీ పరిశీలకుడు పర్వేజ్ కొన్న అన్నారు. శనివారం మండలంలోని నిధానపల్లి సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డితో పాటు పలువురు నాయకులు వారి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీకోసం కష్టపడి పనిచేసే కార్యకర్తను గుండెలో పెట్టుకొని కాపాడుకుంటామని, ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్, కొండ మల్లేశం, కడారి మల్లేశం, బాషమల్ల రాజు, బీమనబోయిన చంద్రయ్య, కొండ అశోక్, శ్రీను, సంతోష్, గిరిప్రసాద్, నరేందర్, భిక్షపతి, భీమయ్య, అశోక్, లక్ష్మాపురానికి చెందిన బత్తుల మల్లేశం, రామన్నపేటకు చెందిన ఎండీ నాజర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కొండ శేఖర్, ఎండీ జమీరొద్దిన్, జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, ఎండీ రెహాన్, పున్న రమేష్, గాదె శోభారాణి, బత్తుల కృష్ణగౌడ్, వనం చంద్రశేఖర్, గోదాసు పృథ్వీరాజ్, బత్తుల నవీన్, జెల్ల వెంకటేశం, మధుబాబు, అక్రం పాల్గొన్నారు.

మహిళా కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం..

కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, పార్లమెంట్ ఇన్‌చార్జ్ శాంత ఫిలిఫ్‌లు శనివారం మునిపంపుల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, రచ్చ విజయ, పద్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా



ఆత్మకూరు(ఎం) : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం) : ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, మొరిపిరాల, సింగారం, కాల్వపల్లి, మోదుగుకుంట, కొరటికల్, ఆత్మకూరు(ఎం)లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి నిత్యావసర వస్తువులను, మాస్కులను అందజేశానని, అంతేకాకుండ మంచినీటి క్యాన్లను పంపిణీ చేశానని, ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించానని తెలిపారు. సీఎం కేసీఆర్ మాయమాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ప్రచారంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, కొమిరెల్లి రాంరెడ్డి, జామ యాదయ్య, మామిడి లలిత, నాయకులు దిగోజు నర్సింహరెడ్డి, ముద్దసాని సిద్దులు, పరకాల అంజయ్య, జెట్ట ధనుంజయ్య, పోతగాని మల్లేశం గౌడ్, హన్మంతుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాసాన్‌పల్లిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

గుండాల : ఆలేరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కేమిడి అనితారవికుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ అయిలయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ యాదగిరి, నాయకులు ఎల్లయ్య, సుధాకర్‌రెడ్డి, లింగయ్య, ఎల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో పోలీసుల కవాతు

భువనగిరి క్రైం : జిల్లా కేంద్రంలో శనివారం పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. జగదేవ్‌పూర్, హనుమాన్‌వాడ, వినాయక చౌరస్తాల మీదుగా కవాతు కొనసాగింది. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో విశ్వాసం పెంపొందించడానికే కవాతు నిర్వహించినట్లు డీసీపీ రాజేశ్‌చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ డీసీపీ రవికుమార్, ఏసీపీ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచకుండా గెలవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ నాయకులు

భువనగిరిటౌన్ : ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచకుండా తనపై గెలవాలని ధర్మ సమాజ్ పార్టీ భువనగిరి అభ్యర్థి నల్ల నరేందర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించి జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 65సంవత్సరాలుగా నియోజకవర్గంలో రెడ్లు మాత్రమే ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్నారని, ఇప్పుడున్న బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెడ్లకే టికెట్లు కేటాయించాయని విమర్శించారు. ధర్మ సమాజ్ పార్టీ మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తుందన్నారు. ప్రజలందరూ టార్చ్‌లైట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింగ్, శివ, మహేష్, శ్రీకాంత్, రాంబాబు, మహేష్, కృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల సందర్శన

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పారుపల్లి, కొరటికల్, పల్లెర్ల, ఆత్మకూరు(ఎం) గ్రామాలను ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలుగా అధికారులు గుర్తించారు. దీంతో సీఆర్‌పీఎఫ్ పోలీసు బలగాలు ఆ గ్రామాలను సందర్శించి పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆడెపు అండాలు, ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ షఫీవోద్దీన్, ఆర్‌ఐ చిప్పలపెల్లి యాదగిరి తదితరులు ఉన్నారు.